క్లుప్తంగా

సీఎం జగన్‌పై దాడి పిరికిపంద చర్య



గుడివాడ టౌన్: బస్సు యాత్రలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై శనివారం రాత్రి విజయవాడకు చేరుకున్న సమయంలో రాళ్లదాడి చేయడం పిరికిపంద చర్య అని వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక ఈ విధమైన నీచమైన చర్యలకు ప్రతిపక్ష నాయకులు పాల్పడుతున్నారని తెలిపారు. దీనిని వైఎస్సార్ సీపీ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. జగన్‌పై ప్రజాదరణ చూడలేక కుట్రతో ఈ దాడికి పాల్పడ్డారని తెలిపారు. రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు.

ఆదివినాయక స్వామి ఆలయానికి శంకుస్థాపన



మండవల్లి: మండలంలోని పెరికెగూడెంలో ఆదివినాయస్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ కొబ్బరికాయ కొట్టి శనివారం పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వామి ఆశీస్సులతో ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి అవుతుందన్నారు. నాయకులు సయ్యపురాజు గుర్రాజు, ఎంపీటీసీ పెరుమాళ్ల లక్ష్మీకాంతం, సోమిరెడ్డి, జి.ప్రదీప్, పి.రాంబాబు, ఎస్.కుమారస్వామి, ఖాదర్‌బాషా, పి.పెద్దబ్బాయి, బ.సత్యనారాయణ, ఆర్.యశోదనరావు, ఎస్.నాగరాజు పాల్గొన్నారు.

రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుకు వేయండి

మండవల్లి: మండలంలోని గున్ననపూడి, పసలపూడి సచివాలయ పరిధిలో శనివారం ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు చిన్న కోడలు దూలం స్వాతి వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి ఇంటింట ప్రచారం చేశారు. ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)ను గెలిపించాలని కోరారు.

నేడు అంబేడ్కర్ జయంతి వేడుకలు

పామర్రు: స్థానిక పామర్రు ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఆదివారం ఉదయం 6.30 నిమిషాలకు బీఆర్ అంబేడ్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది శనివారం తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ పాల్గొంటారని పేర్కొన్నారు.

ఘనంగా వీకేఆర్ పాలిటెక్నిక్ వార్షికోత్సవం

గుడివాడ టౌన్: స్థానిక వీకేఆర్ అండ్ వీఎన్‌బీ పాలిటెక్నిక్ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎలక్ట్రికల్ డిప్యూటీ ఇంజినీర్ బి. శ్రీనివాసరావు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, ప్రిన్సిపాల్ ఎం. నాగు, డైరెక్టర్ కల్యాణ్‌కుమార్ పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు అదనపు బోనస్ పంపిణీ



పామర్రు: విజయవాడ కృష్ణా మిల్క్ యూనియన్ వారు పాలసేకరణ కేంద్రంలో పాలు పోసే వారికి అదనపు బోనస్‌ను అందజేసినట్లు స్థానిక పాల శీతల కేంద్రం మేనేజర్ దామోదరం కృష్ణగోపినాథ్ తెలిపారు. స్థానిక గంగానమ్మ గుడివద్ద ఉన్న పాల సేకరణ కేంద్రంలో శనివారం ఆయన పాల సేకరణ కేంద్రం అధ్యక్షుడు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డితో కలిసి పాల ఉత్పత్తిదారులకు బోనస్‌ను అందజేశారు. మేనేజర్ మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్, ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో పాల ఉత్పత్తిదారులు పోసిన పాల విలువ రూ.1 కి రూ.0-10పై చొప్పున అదనపు బోనస్‌గా అందజేసినట్లు పేర్కొన్నారు. పాల సేకరణకేంద్రంలోని 290 మంది సభ్యులకు రూ.4.84 లక్షలను అదనపు బోనస్‌గా పంపిణీ చేసినట్లు తెలిపారు. తాళ్ల అంజిరెడ్డి రూ.10,800 తీసుకుని ప్రథమ స్థానంలో ఉండగా దేవరబోయిన నాని రూ.10,200 తీసుకుని ద్వితీయ స్థానంలో ఉన్నారన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

గుడివాడ టౌన్: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం బస్టాండ్ సెంటర్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. క్లబ్ అధ్యక్షురాలు జయలక్ష్మి – సీతారామస్వామి దంపతుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ప్రారంభ సూచికగా మజ్జిగ పంపిణీ చేశారు. సేవా సంస్థ ప్రెసిడెంట్ శేషగిరిరావు పాల్గొన్నారు.

‘మేమంతా ఎమ్మెల్యే కొడాలి నాని వెంటే’

గుడివాడ టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వర రావు(నాని) వెంటే తామంతా ఉంటామని ముస్లిం మైనార్టీ నాయకులు, మహిళలు పేర్కొన్నారు. స్థానిక 10, 11 వార్డులలో కొడాలి నాని శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. స్థానిక బంటుమిల్లి రోడ్, పెద్దవీధి, కుమ్మరి చెరువు తదితర ప్రాంతాల్లో జరిగిన ప్రచారంలో స్థానికులు కొడాలి నానికి పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు. ముస్లిం మైనార్టీలకు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించి సమాజంలో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చారని ముస్లిం నాయకులు కొడాలి నానితో అనడం నేటి ప్రచారంలో ప్రత్యేకత. ఆయన కుమారుడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నుంచి ముస్లిం మైనార్టీలకు రావాల్సిన అన్ని సంక్షేమ పథకాల స్థాయిని పెంచి తమను ఆదుకుంటున్నారని తెలిపారు. అందుకే తామంతా జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా ఓట్లు వేస్తామన్నారు. ముస్లిం యువత స్థానిక ముబారక్ సెంటర్‌లో గజమాల వేసి స్వాగతం పలికారు. వార్డు ప్రజలతో ఎమ్మెల్యే నాని మమేకమవుతూ గడప గడపకు ప్రచారం చేశారు. మహిళలు హారతులు ఇస్తూ ఆయనకు స్వాగతం పలికారు. తనకు గత అన్ని ఎన్నికల్లో మద్దతు ఇస్తూ గెలిపించడంలో ముస్లింల పాత్ర ఎంతో ఉందని, ప్రతి ఎన్నికలోనూ ఈ వార్డులో తనకు మెజార్టీ ఓట్లు రావడం ఈ వార్డు ప్రజలు ఇస్తున్న మద్దతుకు నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత 18 రోజులుగా తాను గడప గడపకు తిరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఇస్తున్న మద్దతును చూసి, తాను తప్పక విజయం సాధిస్తానని కొడాలి నాని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ నాయకులు, అన్ని అనుబంధ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



ఓటర్లకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని



వృద్ధురాలి యోగక్షేమాలు తెలుసుకుంటున్న కొడాలి నాని



ఎమ్మెల్యే కొడాలి నానిని గజమాలతో సత్కరిస్తున్న ముస్లిం యువత

తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

ఎమ్మెల్యే కొడాలి నాని



గుడివాడ టౌన్: వర్షాభావ పరిస్థితుల వలన తాగునీటి ఎద్దడి ఏర్పడిందని, ఆ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. వాతావరణం అనుకూలించకపోవడంతో వర్షాలు అధికంగా కురవక పోవడం కారణంగా పట్టణంలోని చెరువులలో నీటిమట్టం తగ్గిందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచే నాటికి పట్టణంలో కేవలం 47 ఎకరాల చెరువు మాత్రమే ఉండేదని తెలిపారు. గుడివాడ ప్రజల దాహార్తిని తీర్చేందుకు అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డిని కోరగా ఆయన 106 ఎకరాల చెరువు నిర్మించారని పేర్కొన్నారు. నీటిమట్టం తగ్గడం కారణంగా బురదనీరు పెరిగిందన్నారు. అది ఎంత శుద్ధి చేసినా పూర్తి స్థాయిలో మంచినీరు లభించడం లేదన్నారు. నీరు కొంత మట్టివాసన కూడా వస్తున్నాయని తెలిపారు. నీరు పూర్తి స్థాయిగా లేకపోవడంతో అరగంట సరఫరా చేయాల్సిన నీటిని కేవలం 20 నిమిషాలు ఇస్తున్నామన్నారు. రెండు రోజుల క్రితమే కాలువలు వదలడం వలన ఇప్పటికే చెరువు వద్దకు నీరు చేరుకుందని, నాలుగైదు రోజుల్లో చెరువులు నింపేస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో నాలుగు టీఎంసీలు నీటి నిల్వలే ఉన్నాయని మే, జూన్ నెలల్లో వర్షం పడే వరకు నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ట



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

ముదినేపల్లి రూరల్: మండలంలోని పెనుమల్లి శివారు శింగవరంలో శ్రీకోదండ సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు శనివారం వైభవంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామి, అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు మోట్రు ఏసుబాబు, సయ్యపురాజు గుర్రాజు, సొసైటీ అధ్యక్షుడు ముత్యాల రాంబాబు, ఖాదర్‌బాషా, ఆలయ నిర్వాహణ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా గురజలో వైఎస్సార్ సీపీ మీడియా సెల్ మండల కన్వీనర్ పేర్ని పృథ్వీ నూతన గృహప్రవేశ సందర్భంగా జరిగిన సత్యనారాయణస్వామి వ్రత కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పృథ్వీ దంపతులు డీఎన్నార్ చిత్రపటాలను అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించుకోవాలి



జల్సా రాయుడిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్



కొండంగిలో ఇంటింట ప్రచారంలో ఎమ్మెల్యే డీఎన్నార్ పెద్ద కోడలు శ్రీఅనుపమ

కలిదిండి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమవుతుందని, ప్రజలంతా జగనన్నను ఆశీర్వదించి మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండంగి గ్రామంలో నాయకులతో కలిసి శనివారం ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదలకు చేస్తున్న మేలును తట్టుకోలేక టీడీపీ అధినేత చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలు చేస్తూ ప్రజలను ఇబ్బందులపాలు చేస్తున్నారన్నారు. ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఏలూరు ఎంపీ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్‌యాదవ్, కై కలూరు అసెంబ్లీ అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం మట్టగుంట గ్రామానికి చెందిన సిరింగి జల్సా రాయుడు వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే డీఎన్నార్ పార్టీ కండువా కప్పి వైఎస్సార్ సీపీలోకి స్వాగతం పలికారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే డీఎన్నార్ పెద్ద కోడలు శ్రీఅనుపమ, జెడ్పీటీసీ సభ్యురాలు బొర్రా సత్యవతి, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, సర్పంచ్ తిరుమని జ్యోతి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమని రమేష్ పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ పథకాల అమలు

కలిదిండి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమవుతుందని, ప్రజలంతా జగనన్నను ఆశీర్వదించి మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే డీఎన్నార్ పెద్ద కోడలు శ్రీఅనుపమ ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారం భాగంగా కొండంగి గ్రామంలో నాయకులతో కలిసి శనివారం ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఏలూరు ఎంపీ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, కై కలూరు అసెంబ్లీ అభ్యర్థిగా దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, సర్పంచ్ తిరుమని జ్యోతి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమని రమేష్, ఏఎంసీ మాజీచైర్మన్ అయినాల బ్రహ్మాజీ, నాయకులు ఆంజనేయులు, గండికోట వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కొల్లేరు ప్రాంత అభివృద్ధిపై సీఎం ప్రత్యేక శ్రద్ధ

– ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ

కై కలూరు: కొల్లేరు ప్రాంత అభివృద్ధిపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జంగంపాడు, పెదకొట్టాడ, చిన కొట్టాడ గ్రామాల్లో రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి అందరూ సహకరించాలని కొల్లేరు పెద్దలతో సమావేశాలు శనివారం నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ కొల్లేరు ప్రజల పక్షానే ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ రుణం ఓటు ద్వారా తీర్చుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ముంగర నరసింహరావు, ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, పెంచికలమర్రు సర్పంచ్ జయమంగళ కాసులు, సయ్యపురాజు గుర్రాజు, సతీష్ పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

కై కలూరు: కోడిపందేలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టౌన్ సీఐ ఆకుల రఘు హెచ్చరించారు. కై కలూరు మండలం శ్యామలాంబపురంలో శనివారం పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.7,500 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

చంద్రబాబుకు వలంటీరు వ్యవస్థ అంటే భయం



మండలి హనుమంతరావు

గుడివాడ టౌన్: వలంటీరు వ్యవస్థను చూసి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భయపడుతున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు అన్నారు. శనివారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచిన వలంటీరు వ్యవస్థ జగన్ మోహన్‌రెడ్డిని ఆయన పాలనను ప్రజల్లో స్థిరపర్చిందన్నారు. దీంతో జగన్ మోహన్‌రెడ్డికి ప్రజలు దగ్గరయ్యారన్నారు. ఇది గమనించిన చంద్రబాబు నాయుడు ఏదో ఒకవిధంగా ప్రజలను జగన్‌మోహన్‌రెడ్డికి దూరం చెయ్యాలనే కుట్రలు ప్రారంభించారన్నారు. అందులో భాగంగా వ్యవస్థపై బురద జల్లడం, అసభ్యకరమైన విమర్శలు చెయ్యడం, నీచంగా మాట్లాడటం వంటివి చేసి, చివరకు పింఛన్ పంపిణీ విషయంలో కూడా ఆయన విషం చిమ్మారన్నారు. దీంతో ప్రజల నుంచి వ్యతిరేకత రావడంలో ఇప్పుడు తిరిగి వలంటీరు వ్యవస్థను కొనసాగిస్తామని, వారి వేతనాలు పెంచుతామని రకరకాలుగా మాట్లాడుతున్నరన్నారు.

ముగ్గుల పోటీలు



పామర్రు: స్థానిక చెన్నువానిపురంలో ఆదివారం అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని స్థానిక అంబేడ్కర్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో పలురకాల పోటీలను నిర్వహించారు. వారు మాట్లాడుతూ మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించామని తెలిపారు. సుమారు 25 మంది మహిళలు పాల్గొన్నారన్నారు. అంతే కాకుండా లెమన్ అండ్ స్పూన్, పరుగు పందెం పోటీలను నిర్వహించామని తెలిపారు. విజేతలకు ఆదివారం అంబేడ్కర్ విగ్రహం వద్ద బహుమతులను అందజేస్తామని పేర్కొన్నారు.

నీటి చౌర్యానికి పాల్పడితే చర్యలు

కైకలూరు: పంట కాలువల ద్వారా గ్రామాల్లో తాగు నీటి చెరువులను తక్షణం నింపుకునేందుకు విడుదల చేస్తున్న నీటిని ఇతర అవసరాలకు మళ్లిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కై కలూరు తహసీల్దార్ ఎస్.పోతురాజు శనివారం హెచ్చరించారు. కై కలూరు మండలం ఆచవరం మలుపు వద్ద శుక్రవారం అర్ధరాత్రి చేపల చెరువుకు నీటిని తరలించే మోటారు, పైపులను గస్తీ టీమ్ సీజ్ చేశారు. ఈ ఘటనను పురస్కరించుకుని తహసీల్దార్ మాట్లాడుతూ ఇప్పటికే ఆక్వా రైతులందరికీ నీటిని తరలించవద్దని స్థానిక మత్స్యశాఖ ద్వారా నోటీసులు ఇచ్చామన్నారు. కాలువ గట్లుపై కనిపించే అన్ని మోటార్లను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. మంచినీటి చెరువులకు మళ్లించుకోవాలి

ముదినేపల్లి రూరల్: మండలంలోని ప్రధానమైన పోల్‌రాజ్ కాలువ పరిధిలోని గ్రామాలకు తాగు నీటిని విడుదల చేసినట్లు ఇరిగేషన్ ఏఈ కిషోర్ శనివారం పేర్కొన్నారు. ఈ నీటిని బ్రాంచి కాలువల గుండా మంచినీటి చెరువులకు పంచాయతీలు మళ్లించుకోవాలని సూచించారు. బ్రాంచి కాలువల నుంచి ఇతర మార్గాల ద్వారా చేపల చెరువులకు, ఇతర అవసరాలకు నీటిని మళ్లిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఆచవరం మలుపు వద్ద నీటిని తరలిస్తున్న ఇంజన్‌ను సీజ్ చేస్తున్న గస్తీ బృందం

ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలి



పామర్రు: రానున్న సార్వత్రిక ఎన్నికలు–2024ను విజయవంతంగా నిర్వహించాలని పామర్రు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బీ శ్రీదేవి అన్నారు. స్థానిక కంచర్ల రామారావు జెడ్పీ హైస్కూల్లో ఎన్నికలకు హాజరయ్యే పీఓ, ఏపీఓ తదితరులకు మొదటి విడత శిక్షణ తరగతులను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 670 మంది ఎన్నికల విధుల్లో హాజరు కానున్నారు. వీరిలో ప్రస్తుతం 300 మందికి శిక్షణ తరగతులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మిగిలిన 370 మందికి ఈనెల 15వ తేదీన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 15వ తేదీ నాటికి పోస్టల్ బ్యాలెట్లను కౌంటర్లలో దాఖలు చేయాలని కోరారు. ఈ శిక్షణ తరగతులను ఇద్దరు రిసోర్సు పర్సన్‌లు, ఐదుగురు ఏఎల్ఎంటలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల విధులకు హాజరయ్యే వారికి పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చి ఎన్నికల విధులకు పంపించనున్నట్లు తెలిపారు.

సీఎం వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలి



పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే డీఎన్నార్

మండవల్లి: దేశంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలిపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రతిఒక్కరూ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండవల్లిలో శనివారం 6, 7, 10 వార్డులలో ఐదో రోజు గుడ్‌మార్నింగ్ మండవల్లి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అవినీతికి తావులేని పాలన అందజేస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యేకు ప్రజలు స్వాగతం పలుకుతూ పలుచోట్ల హారతులు పట్టారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరారవు, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, సర్పంచ్ మెండా ఝాన్సీ, సురేష్, నాయకులు ముంగర మల్లికార్జునరావు, సొసైటీ అధ్యక్షుడు గుడివాడ బాబీ, మాజీ అధ్యక్షుడు బొమ్మనబోయిన గోకర్ణ, ఎంపీటీసీ సభ్యులు పెరుమాళ్ల లక్ష్మీకాంతం, దారం రమేష్, నాయకులు మురళీకృష్ణ, సత్యనారాయణ, శొంఠి కుమారస్వామి, జంగం రాందాసులు, మాణిక్యాలరావు, బోయిన నారాయణ, నాంచారయ్య, రాణి, శివరామకృష్ణ పాల్గొన్నారు.

క్రీస్తు ఆరాధనలో ఎమ్మెల్యే

మండవల్లి: మండవల్లిలోని హోలీ ఆర్మీ ఫెలోషిప్ చర్చిలో జరుగుతున్న క్రీస్తు ఆరాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో మంచి జరగాలంటే సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యపడుతుందన్నారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, గుమ్మడి వెంకటేశ్వరరావు, మెండా సురేష్, బి.గోకర్ణయాదవ్ పాల్గొన్నారు.

దమ్మున్న నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి

మాజీ మంత్రి పేర్ని నాని



గుడివాడ టౌన్: గుడివాడ పట్టణంలో జరగనున్న మేమంతా సిద్ధం సభకు విచ్చేయుచున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృష్ణాజిల్లా ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) అన్నారు. శనివారం ఆయన స్థానిక వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలో జరగనున్న మేమంతా సిద్ధం కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విచ్చేస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి తన పరిపాలన వలన ప్రజలకు ఏం మేలు జరిగింది? తన పాలన ప్రజలు ఎందుకు మెచ్చుకుంటున్నారు? జగన్ మోహన్‌రెడ్డి ఏలుబడి వలన ఈ రాష్ట్రంలో ఏయేయే వర్గాలకు ఎలా మేలు జరిగింది? దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు ఏ విధంగా చేరాయి? తన పాలన వలన ఎలాంటి మేలు ప్రజలు పొందారు? అనేది వివరించేందుకు ఆయన విచ్చేస్తున్నారన్నారు. ఆయన వస్తున్న సందర్భంగా వేలాదిగా ప్రజలు తరలివచ్చి ఆయన సందేశాన్ని ఆలకించి పార్టీ నాయకులను ఆశీర్వదించాలని కోరారు.

‘మేమంతా సిద్ధం’ సభను జయప్రదం చేయండి

గుడివాడ టౌన్: గుడివాడ పట్టణంలో జరగనున్న మేమంతా సిద్ధం సభ జయప్రదం చేయాలని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు కోరారు. స్థానిక వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. తాను చేసిన సంక్షేమ కార్యాక్రమాలు ప్రజలకు వివరిస్తూ రానున్న ప్రభుత్వంలో తానేం చేస్తాననేది వివరించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్టణానికి విచ్చేస్తున్నారన్నారు. గుడివాడ నియోజకవర్గంలోని నందివాడ, గుడ్లవల్లేరు, గుడివాడ రూరల్ మండలాలకు చెందిన వైఎస్సార్ సీపీ అభిమానులు, పార్టీ నాయకులు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, వార్డు కౌన్సిలర్‌లు, గ్రామ సర్పంచ్‌లు వేలాదిగా పాల్గొని సభను జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెండా చంద్రపాల్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వీరిశెట్టి నరసింహరావు, నాయకులు చుండూరి శేఖర్, అల్లం రామ్మోహనరావు, ఎ.కృష్ణమోహన్, టీవీ రమణకుమార్ పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ

పామర్రు: జాతీయ మౌలిక సదుపాయాల అభివృద్ధికి అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహనకు అగ్నిమాపక వారోత్సవాలను ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు పామర్రు స్టేషన్ అగ్నిమాపక అధికారి నాగిరెడ్డి రాంబాబు పేర్కొన్నారు. స్థానిక అగ్నిమాపక కార్యాలయంలో వారోత్సవాల కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఎక్కడైనా అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కి సమాచారం అందించడం మర్చి పోవద్దన్నారు. అగ్ని ప్రమాద నివారణ పద్ధతులు తీసుకోవాల్సిన చర్యలు ఈ కరపత్రాలలో ముద్రించినట్లు పేర్కొన్నారు. వేసవిలో తరచుగా జరిగే అగ్ని ప్రమాదాల నివారణ గురించి గ్రామాలలో అగ్నిమాపక కేంద్ర సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 14నుంచి 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర డీఓపీ రామ్‌ప్రసాద్, ఎల్ఎఫ్ఎం నాగరాజు, ఎఫ్ఎం కె.రాజు, హెచ్‌బీ ఎన్.చందు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఓ రాంబాబు

విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేత

తోట్లవల్లూరు: ప్రభుత్వం, దాతలు అందిస్తున్న సహకారం వినియోగించుకుని విద్యార్థులు క్రమశిక్షణగా చదువుకోవాలని మెగా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్(మెయిల్) ప్రతినిధి కొమ్మారెడ్డి బాపిరెడ్డి తెలిపారు. మండలంలోని భద్రిరాజుపాలెం ఎంపీయూపీ పాఠశాల్లో విద్యార్థులకు ఆయన శనివారం ఆర్థికసాయం అందజేశారు. తన మనుమరాలు సీహెచ్ ధాత్రిరెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని 16 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 2 వేల చొప్పున రూ. 32 వేలను బాపిరెడ్డి అందజేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడంతోపాటు పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అవసరమైన భోజనశాల నిర్మాణానికి తనవంతు సాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పాఠశాల హెచ్ఎం ఫణీంద్రకుమార్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ నాగమల్లేశ్వరి, ఉపాధ్యాయులు జ్యోతి, కుసుమకుమారి, యోబు, అనిత, సునీత, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.



విద్యార్థులతో దాత బాపిరెడ్డి, ఉపాధ్యాయులు